కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 12, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## అగ్నిప్రమాద సంఘటన
# దురదృష్టకరం

- ప్రమాధ సంఘటన పై లోతైన విచారణ
- బాధిత వ్యాపారుడికి న్యాయం జరిగేలా కృషి
- పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు
- విలేకరుల సమావేశంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దోరెపల్లి శ్వేత

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మార్కెట్లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద సంఘటన అత్యంత దురదృష్టకర సంఘటనగా భావిస్తున్నట్లు ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ దోరెపల్లి శ్వేత తెలిపారు ఆదివారం తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ షేక్ అఫ్జల్ తో కలిసి ఆమె మాట్లాడారు ఖమ్మం మార్కెట్లో గతంలో ఎప్పుడూ లేనివిధంగా అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరగడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. ప్రమాదానికి దారి తీసిన కారణాలను పోలీసు అధికారులు విచారణ చేస్తున్నారని కొద్ది రోజుల్లోనే ఇందుకు సంబంధించిన వివరాలు తెలుస్తాయన్నారు.

ఈ అగ్ని ప్రమాదంలో చిట్టూరు శ్రీనివాస్ అనే వ్యాపారికి సంబంధించిన 1809 పత్తి బస్తాలు అగ్నికి ఆవుతయ్యాయన్నారు సుమారుగా రూ 50 లక్షల వరకు నష్టం వాటిల్లె అవకాశం ఉందని వ్యాపారులు తెలిపారన్నారు. అయితే ఇప్పటికే మార్కెట్ పరిధిలోని అన్ని మిగతా 2లో..



## పోరాటాలకు ఓనమాలు నేర్పిందే
# ఎర్రజెండా

- పార్టీ మారేవారా మాకు నీతులు చెప్పేది
- బీజేపీ మాకు ప్రథమ శత్రువు
- కమ్యూనిస్టుల త్యాగాలతో పునీతమైన తెలంగాణ
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

వనం నాగయ్య, కెరటం న్యూస్

పోరాటాలకు ఓనమాలు నేర్పిందే కమ్యూనిస్టులని, వారి పోరాటాలు లేకుండా ఈదేశంలో ఏసమస్య కుడా పరిష్కారం కాలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ నేల పునీతమైందన్నారు. కొత్తగూడెంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజాగర్జన పేరిట జరిగిన భారీ బహిరంగ సభకు లక్ష మందికి పైగా హాజరయ్యారు. ఈ సభకు అధ్యక్షతన వహించిన కూనంనేని మాట్లాడుతూ కమ్యూనిస్టుల సత్తా ఏమిటో ఈ బహిరంగ సభద్వారా నిరూపితమైందన్నారు. ఒక్కరూపాయి కూడా తీసుకోకుండా లక్ష మంది తరలివచ్చి కమ్యూనిస్టు పార్టీ ఖ్యాతిని ఇనుమడింప జేశారన్నారు. కమ్యూనిస్టులకు విమర్శలు కొత్తేమీ కాదని, యదనిండా గాయాలతోనే కమ్యూనిస్టు పార్టీ ఎదిగిందని, ఏసి గదుల్లో మిగతా 2లో..






## ఖమ్మంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కొరకు
# ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

- గిరిజన బందును వెంటనే ప్రవేశపెట్టాలి
- 17న ఖమ్మంలో ఠాను నాయక్ విగ్రహావిష్కరణ సభను జయప్రదం చేయండి
- గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

2 లో

## లెక్కలతో రాజకీయ ఐఖ్యత
# సాధ్యం కాదు

- మోదీ, అదానీ కవలలు ధరల నియంత్రించలేని కేంద్రం
- హామీల అమలు చేయకుండా విజయం సాధ్యం కాదు
- బహిరంగ సభలో నారాయణ

వనం నాగయ్య, కెరటం న్యూస్



లెక్కలతో రాజకీయ ఐఖ్యత సాధ్యం కాదని, పరస్పర సహకారం అన్నింటికీ మించి అవగాహన ముఖ్యమని సిపిఐ జాతీయ మిగతా 2లో..

## పోరాటాలకు ఓనమాలు నేర్పిందే

# ఎర్రజెండా





(మొదటి పేజీ తరువాయి..)

కూర్చుని కొందరు కమ్యూనిస్టులను విమర్శిస్తున్నారన్నారు. కమ్యూనిస్టులు లేకుండా ఇప్పటి తెలంగాణ సాధ్యమయ్యేదా అని, అసలువారి పోరాటమే లేకుంటే నాలుగున్నర వేల మంది అమరులు బలిదానాలు లేకుండా తెలంగాణ ఉండేదా అని ప్రశ్నించారు. దేశానికి స్వతంత్రం రాకముందే ప్రజల్లో సమానత్వాన్ని కమ్యూనిస్టులు తట్టి లేపారని, ఆ విషయాలనే బాబా సాహేబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందు పరిచారని కూనంనేని చెప్పారు. దున్నేవానికే భూమి దక్కాలని, శ్రమకు తగ్గ ఫలితం రావాలని, రైతు, కార్మిక సంఘాలను కమ్యునిస్టులు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులు, దళితులు, గిరిజనులు ఇతరులు అన్న కులభావం లేకుండా సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారమన్నారు. వందేళ్లయినా కమ్యూనిస్టులు నవ యవ్వనంతో పోరాడుతున్నారని, కొత్తగూడెం బహిరంగ సభే ఇందుకు సాక్షం అన్నారు. అన్ని వర్గాల తరుపున బహుముఖ పోరాటాలు చేస్తున్నామని, కమ్యూనిస్టుల రక్తంలోనే పోరాట పటిమ ఉందన్నారు. పేదలు ఉన్నంత కాలం పోరాటాలుంటాయని, నాటి భగత్ సింగ్, చేకువేరా, ఐలమ్మ, కొమరయ్య, శేషగిరి, మొదలు నేటి త్యాగ ధనుల వరకు వారిచ్చిన స్ఫూర్తితో మరింత ముందుకు సాగుతామన్నారు. బిజేపి ముస్లీంలు మొదటి శత్రువుల అని, కమ్యునిస్టులు రెండో శత్రువులు అని, క్రిష్టియన్లు మూడో శత్రువులని ప్రచారం చేస్తోందని, కానీ కమ్యూనిస్టులకు మాత్రం తొలి నుండి తుదిదాగా బిజేపినే ప్రధమ శత్రువన్నారు. బండి సంజయ్ లాంటి వ్యక్తులు సిగ్గులేకుండా ఉపన్యాసాలు చేస్తున్నారని, అవకాశ వాద రాజకీయాలకు ఆయన పెట్టింది పేరన్నారు. పార్టీలు మారే అడ్డమైన గాడిదలు కమ్యూనిస్టులకు నీతులు చెబుతున్నారని, విమర్శించడం ఒక ఫ్యాషన్ మారిందన్నారు. హిందూ మతాన్ని రక్షిస్తున్నట్లు నటిస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. బిజేపి పుట్టుకకు ముందే ధర్మం పుట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరిష్కారం కాని సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. అర్హత గల ప్రతీ పోడురైతుకు పట్టా ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సింగరేణి ప్రైవేటీ కరణను నిలుపుదల చేయాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. రైతు రుణ మాఫీని అమలు చేయాలని, సొంత స్థలాల్లో ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షలు కేటాయించాలని, నిరుద్యోగ భృతిని అమలు చేయాలని చెప్పారు. సమస్యలు పరిష్కారం కాకుంటే ప్రజాపోరాటాలు తప్పవన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ బిజేపి విధానాలను ఎండగట్టడం కమ్యూనిస్టులకు అవసరమని, బిజేపి దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశాన్ని నాశనం చేసేందుకు సంసిద్ధమవు తోందని, ఈ సమయంలో కమ్యునిస్టులుగా మతోన్మాదాన్ని అపడం మన ధర్మం అని అన్నారు. కమ్యూనిస్టులుచట్ట సభల్లో ఉంటే జరిగే లాభాలు ప్రజలకు తెలుసని, గతంలో ఈ ప్రాంతం నుండి సిపిఐ ప్రాతినిధ్యం వహించిన కాలంలో బయ్యారం ఉక్కు గనిని కాపాడిందని చెప్పారు. ఈ ప్రాంతం నుండి అనేక మంది కమ్యూనిస్టులు ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేశారన్నారు. ఆ నాటి సాయుధ పోరాటం, తర్వాత కమ్యూనిస్టుల పోరాట ఫలితమే నేటి తెలంగాణ అని చెప్పారు. తెలంగాణ గడ్డ మీద బిజేపికి ఓటు అడిగే హక్కులేదని చెప్పారు.

## లెక్కలతో రాజకీయ ఐఖ్యత సాధ్యం కాదు

(మొదటి పేజీ తరువాయి..)

కార్యదర్శి డా.కే. నారాయణ తెలిపారు. వికీపీకి వ్యతిరేకంగా పోరాడే క్రమంలోనే బిఆర్ఎస్ కు మద్దతు పలికామని, ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత కేసిఆరే అన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ప్రజాగర్జన పేరిట భారీ బహిరంగ సభ జరిగింది. సభకు లక్షకు పైగా తరలివచ్చారు. సభా ప్రాంగణమైన ప్రకాశం స్టేడియం జనంతో కిక్కిరిసి పోయింది. ఎటు చూసినా జనమే కనిపించారు. కొత్తగూడెం పురవీధులు అరుణ నిర్గాన్ని సంతరించుకున్నాయి. సిపిఐ జిందాబాద్ నినాదాలతో మార్మోగింది. సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన సభలో నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ వీరోచిత పాత్ర పోషించిందన్నారు. సిపిఐ తెలంగాణ సాయుధ పోరాటం లేకుండా అసలు తెలంగాణ ప్రాంతం దేశంలో ఉండేది కాదని, సిపిఐ మద్దతు లేకుండా తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేది కాదని నారాయణ. తెలిపారు. కేసిఆర్ తెలివిగలవాడే కానీ, అతి తెలివి ప్రదర్శిస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. దళితబందు తీరు ఊరికో కోటి, ఇంటికో ఈక మాదిరిగా మారిందని, దళితులకు మూడెకరాల భూమి సంగతి అసలే మర్చిపోయారని తెలిపారు. 11 లక్షల ఎకరాలు పోడుభూము లకు పట్టాలివ్వాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం 4వేల ఎకరాలకే ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సిపిఐ ఎన్నికల కోసమే సభ ఏర్పాటు చేసిందని అంటున్నారని, ఎన్నికల్లోకి పోకుండా ఉండేందుకు తామేమి సన్యాసం తీసుకోలేవన్నారు. సీట్లు అడగడం తమ రాజకీయ హక్కని నారాయణ స్పష్టం చేశారు. విజేపీ విధానాలు ప్రాంతా నికో తీరుగా ఉంటాయని, బిజేపికి కట్టుబానిసగా ఉన్న జగన్‌ను ఇప్పుడు ఎందుకు తిట్టిపోస్తున్నారో అర్ధం కావడంలేదన్నారు. విజేపి ప్యాములు ఉన్నాయని, రాజధాని లేదని, దోచు కుంటున్నారని అవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కర్నాటకలో సందుల్లో గొందుల్లో బిజేపి నేతల తిరిగినప్పటికీ ఫలితం రాలేదని, ఇప్పుడు మోడి, అమీ, నడ్డా తెలంగాణ చుట్టు తిరుగుతున్నారని, తెలంగాణలో బిజేపికి అంతసీన్‌లేదన్నారు. రాజ్యాంగసంస్థ అయిన సిబిఐ, ఇడిలను పెంపుడు కుక్కలగా మార్చేసిందని, బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతోంద ని, కేసిఆర్ సహా ఎవరైనా లొంగితే మరింతగా ఒత్తిడి పెంచు తుందని నారాయణ తెలిపారు. 2014 లో రూ. 400 గ్యాస్ ధర ఉంటే, గ్యాస్ బండ చూసి మహిళలు తనకు ఓటేయాలని చెప్పిన నూడి. ఇప్పుడు రూ. 3150 ధర పెరిగిందని, దీనికి మోడి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పప్పు, ఉప్పు, మెరపకాయలతో సహా నిత్యవసరాల ధరలు భారీగా పెరిగాయని, ఇది మోడి ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. సంపన్న వర్గాల వారికి 32 శాతం నుండి 21 శాతానికి పన్ను తగ్గించి, పేదల నుంచి రూ. 1.5%వీ% లక్షల కోట్లు జిఎస్టి పేరుతో దోచుకున్నారని నారాయణ తెలిపారు. ఆధాని మోది కవలపిల్లలని, వీరద్దరూ కలిసి దేశాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డాడు. దత్తపుత్రులకు దేశం సంపదను కారు చౌకగా కట్టబెట్టేందుకే ప్రధాని పదవి తీసుకున్నారని నారాయణ ఆరోపించారు. మోడితో రాజ్యాంగానికి అత్యంత ప్రమాదం. పొందుందని, నుంత్రి వర్గంలో 24 మంది నేరస్తులు ఉన్నారని తెలిపారు.

మోడీ రాష్ట్రపతిని పిలువకుండా ఎందుకు పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారని, దానికి సహేతుకమైన కారణం చెప్పగలరా అని నూటి ప్రశ్న వేశారు. మోడి హాయంలో న్యాయవ్యవస్థ కుడా తన పరపతిని కోల్పోతుందన్నారు. సాంకేతిక పరంగా సిపిఐ జాతీయ హొదాను రద్దు చేశారని, ఎలక్షన్ కమీషనర్ నియామకమే చట్ట విరుద్ధమన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే 20 రాష్ట్రాల్లో ఉన్న సిపిఐ జాతీయ హొదా రద్దు వెనుక పెద్ద దురుద్దేశ్యం ఉందన్నారు. తమ పోరాటాన్ని ఆపేందుకు ఎవ్వరు ప్రయత్నించినా ఫలితం ఉండదని, ప్రజల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేసాడు. కొందురు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ రాజకీయాలు చేస్తున్నారని, ఈ అవకాశ వాదులకు బుద్ధి చెప్పాలని నారాయణ అన్నారు. ధనం బలం చూసికుని కొందరు మురిసిపోతున్నారని, ప్రజలు తగు రీతిలో వారికి సమాధానం ఇస్తారని నారాయణ. స్పష్టం చేశారు. ఈ సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు వాడా వెంకటరెడ్డి, మాజీ శాసన సభ్యులు వల్లా వెంకటరెడ్డి, గిరిజన నేత మనీష్ కుంజాం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు, పశ్య పద్మ, తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, ఇటి నర్సింహాం, సీతారామయ్య, కలివేని శంకర్, బాల ముల్లేష్, బాల నర్సింహా, పోటు ప్రసాద్, ఎ. సాబీర్ పాప్కాలి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలాన, రండి సురేష్ పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద సంఘటన

# దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి..)

యార్డు లకు భీమా చేయడం జరిగిందని యార్డులలో ఉన్న పంటకు పంటకు సైతం భీమా వర్తించే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడి బాధిత వ్యాపారికి న్యాయం జరిగే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో నిరంతరం మార్కెట్లోనే అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొద్ది రోజుల్లోనే పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేసి ఇందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. శనివారం జరిగిన అగ్ని ప్రమాద నివారణకు విశేష కృషి చేసిన అగ్నిమాపక సిబ్బందికి ఏసీపీ గణేశ్ త్రీ టౌన్ పోలీసులకు సహకరించిన చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ రుద్రాక్ష మల్లేశం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష కార్యదర్శులు చిన్ని కృష్ణారావు మెంతుల శ్రీశైలం ఉపాధ్యక్షుడు సోమ నరసింహారావు సహాయ కార్యదర్శి మన్యం కృష్ణ కోశాధికారి తల్లాడ రమేష్ ఎగుమతి శాఖ అధ్యక్షుడు నల్లమల ఆనంద్, సంతోష్, దిగుమతి శాఖ కార్యదర్శి ముత్యం ముత్యం ఉప్పల్ రావు మిర్చి శాఖ కార్యదర్శి ఎడ్లపల్లి సతీష్ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కొరకు

# ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

**కూసుమంచి, కెరటం న్యూస్**

జిల్లాలో ఉన్న గిరిజనుల అభివృద్ధి కొరకు ఖమ్మంలో ఐటిడిఏ ను ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గిరిజన బంధు వెంటనే అమలు చేసి గిరిజలకు ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఐటీడీఏ సాధన కమిటీ కన్వీనర్ భూక్యా వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం కూసుమంచి మండలంలో పలు తండాలలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాను తండాలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న గిరిజన ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. గిరిజనులు భూ సమస్య, ఇళ్ల స్థలాల సమస్య, తండాలలో సైడ్ కాలువలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తమ సర్వేలో వెల్లడైన అనేక అంశాలపై గిరిజన సమీకరించి పోరాడుతామని ఆయన ప్రకటించారు. ఈనెల 17న ఖమ్మం లాకారం ట్యాంక్ పై తెలంగాణ రైతంగ సాయుధ పోరాటయోధుడు గిరిజన ముద్దుబిడ్డ జాటోత్ ఠాను నాయక్ విగ్రహ ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారానికి గిరిజలంతా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. నాను తండాలో ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, వ్యవసాయ భూములకు ధరణిలో ఉన్న సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బానోతు రంగానాయక్ , బానోతు రాంమ్మూర్తి, బాదావత్ సైదులు, గుగులోతు నరేష్ పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల 2కే రన్

## విజయవంతం చేయండి: వైరా ఏసీపీ ఎంఏ రెహమాన్



మధిర,జూన్11 కెరటం న్యూస్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అనగా 12.06.2023 ఉదయం 05.30 (ఐదున్నర గంటలకు) వైరా సబ్ డివిజన్ పరిధిలోని అసెంబ్లీ హెడ్ క్వార్టర్స్ మధిర నియోజకవర్గ పరిధి లో 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏసిపి ఎంఏ రెహమాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొంటున్నారని, పెద్ద ఎత్తున మధిర నియోజకవర్గ ప్రజలు మధిర, ఎర్రుపాలెం, బొనకల్, చింతకాని మరియు ముదిగొండ మండలాల ప్రజలు, యువతీ యువకులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, వ్యాయామ ఉపాధ్యాయు లు, విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అదేవిధంగా వివిధ వ్యాపార రంగాల వారు మరియు నియోజకవర్గ అధికారులందరూ ఉదయం 05:30 గంటలకు అందరూ ట్రాక్ షూట్లో వచ్చి 2కె రన్ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా వారు కోరారు . స్థానిక వైయస్సార్ సెంటర్ నుండి ఆర్ వి కాంప్లెక్స్ వయా రైల్వే స్టేషన్ కట్టమైసమ్మ గుడి టాంక్ బండ్ వరకూ సాగే కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఈ సందర్భంగా ఏసీబీ కోరారు. 2కె రన్ కార్యక్రమంలో పాల్గొనే వారి అందరికీ టీషర్ట్ క్యాప్ ఇవ్వనున్నట్లు ఎసిపి తెలియజేశారు.





# పేదలకు దుస్తులు పంపిణీ

మధిర, జూన్11-కెరటం న్యూస్:

మధిర అజాద్ రోడ్డు లో ప్రముఖ సామాజిక సేవకుడు (మధిర ఆశ మిత్ర )ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత ఓల్డ్ క్లాత్ బ్యాంక్ కు కొంత మంది ధనవంతులు వారి పిల్లలు ఇంజీనీరింగ్ చదివే సాఫ్ట్ వేర్ పాపలు యొక్క బిగుతైన డ్రస్ లు మంచి డ్రస్ లు కొండయ్య బృందం నకు అందజేయగా ఆదివారం కొండయ్య గృహ%శీ% వద్దకు నిరుపేద యువత, కాలేజ్ పిల్లలు, పేద మహిళలు వచ్చి వారికి కావలసిన సైజ్ లు సెలెక్ట్ చేసికోని ఉచితంగా తీసుకోని వెళ్లినారు. ఇంకా ఎవరకైనా కావలిసిన వారు వచ్చి తీసుకో ని వెళ్లవచ్చు. మీ బిగుతైన బట్టలు మాకు అందించవచ్చును అని బ్యాంక్ నిర్వహకులు లంకా కొండయ్య అన్నారు.

# చిన్నారిని దీవించిన జెడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్

మధిర,జూన్11-కెరటం న్యూస్ :

మధిర శ్రీ రాస్తు కల్యాణ మండపం నందు జరుగుతున్న చావా సత్యం మానవరాలి ఓనీల అలంకరణ వేడుకలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మరియు మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ , మధిర పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావుగారు, మాజీ ఆత్మ కమిటీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరావు పాల్గొని చిన్నారిని దీవించారు.



# లబ్ధిదారులకు పాస్ పుస్తకాలు పంపిణీ

- పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి



నేలకొండపల్లి, కెరటం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలను పురస్కరించుకుని నేలకొండపల్లి మండల కేంద్రంలోని రైతువేధికలో సుపరిపాలన దినోత్సవ వేడుకలకు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మండ లంలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన 40 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్వా కచ్చర్ క్రింద 120 మంది లబ్ధిదారులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. కుల, ఆదాయ సర్టిఫి కెట్స్ పంపిణీ చేశారు. 3116/-రూ. ఉన్న వికలాంగుల పెన్షన్ మరో 1000/- రూపా యలు పెంచటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్ర పట్టానికి పాలాభిషేకం చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని కులాలకు మతాలకు, అన్ని వర్గాల ప్రజానీకం సంక్షేమ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా రన్నారు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపి అందరి ప్రశంసలు అందు కుంటున్నా రన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి సాధించేందుకు ముందుకు సాగుతున్న ట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్రా రమ్య, తహసిల్దార్ ధార ప్రసాద్, ఎంపీడీవో కే జమలారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి ,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం



మధిర, జూన్ 11 కెరటం న్యూస్

హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా మధిర నియోజక వర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర పట్టణం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, డివిజన్ కమిటీ అధ్యక్షుడు షైక్ బాజి, గౌసుద్దీన్(షన్ను)ఆధ్వర్యంలో హను మాన్ కాలనీ,ముస్లిం కాలనీలో ప్రజలతో మమేకమై ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశ కరపత్రాన్ని ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో హనుమాన్ కాలనీ, ముస్లిం కాలనీ లు ఉన్నాయి. భట్టివిక్రమార్క వేసిన రోడ్లు తప్ప మున్సిపాలిటీ వారు రోడ్లు వేయలేదు. మున్సిపాలిటీ పాలకవర్గం అసలు ఆ కాల నీలు ఉన్నాయి అనే విషయం మర్చిపోయినట్టు గా ఉంది.. నడవడానికి రోడ్లు లేవు, కాలువలు లేవు, కనీసం వీధిలైట్లు వెలగక పోతున్న పట్టించుకునే నాధుడే లేదు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కట్టించిన ఇళ్లలోనే నేటికీ ప్రజలు జీవనం వేళ్ళదీస్తున్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం ట్యాంక్ బండ్ పై ఓవర్ బ్రిడ్జిపై స్ట్రిప్ లైట్లు పెట్టి ఇదిగో మధిర వెలిగిపోతుంది అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప వాస్తవానికి పట్టణంలో సమస్యలు గ్రామ స్థాయి కన్నా అధ్వాన్నంగా ఉన్నాయి, మున్సిపాలిటీ పాలకవర్గం, కమిషనర్,కౌన్సిలర్ లు అసలు ప్రజల సమస్యలు పట్టించుకోవడమే లేదు.. హనుమాన్ కాలనీ ముస్లిం కాలనీ ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని తెలియజేస్తూ భవిష్యత్తులో రాబోయేది ఇందిరమ్మ రాజ్యం అని, ప్రజల బతుకులు మారే రోజులు ఆసన్నమైందని ప్రజలతో చెప్పారు. ప్రతి గడప గడపకు తిరుగుతూ భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వస్తుంది అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ లో సీసీ రోడ్లు వేస్తామని,కాలువలు కట్టిస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం, 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, నియోజకవర్గం ఐఎన్టి యు సి అధ్యక్షుడు కోరంపల్లి చంటి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకట్ రమణ నాయక్, పట్టణ బీసీ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, డివిజన్ కమిటీ అధ్యక్షులు బండారి నరసింహారావు, గద్దల లాలయ్య, గద్దల విజయ్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, జమీల్ పాషా మరియు డివిజన్ కమిటీ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెలనెలా వైద్య శిబిరం విజయవంతం

- 170 మందికి వైద్య సేవలు

నేలకొండపల్లి, కెరటం న్యూస్:

సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రావెళ్ళ భవనంలో నెల నెల ఉచిత వైద్య శిబిరంలో భాగంగా నిర్వహించిన ఆరవ వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 82 మందికి షుగర్ వైద్య సేవలు అందించగా, 37 మందికి సాధారణ వైద్య సేవలు, మరో 49 మందికి కంటి వైద్య సేవలను అందించారు. 37 మంది రోగులకు ప్రముఖ జీర్ణ కోస వ్యాధి నిపుణులు డాక్టర్ సి భారవి, డాక్టర్ కొల్లి అనుదీప్, ఎండి డాక్టర్ పి సుబ్బారావు వైద్య సేవలు అందించారు. 49 మంది రోగులకు ఖమ్మం శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక గ్రామీణ వైద్యులు శిబిరానికి




విచ్చేసిన రోగులకు బీపీ చెక్ అప్ చేయగా, స్థానిక ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపల్ ఈగ అనిల్ కుమార్ వైద్య సేవల నిమిత్తం వైద్యులకు, రోగులకు సహకరించారు. ఈ కార్యక్రమంలో నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, సేవా కమిటీ సభ్యులు కేవీ రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, సూర్యనారాయణ, కోదండ రామారావు, నరసింహారావు, భాస్కరరావు, అబ్దుల్లా పాల్గొన్నారు.



# పేదల పక్షపాతి..

# పెద్ద సైదారెడ్డి

## జీవితాంతం గ్రామాభివృద్ధి కోసం పరితపించిన నాయకుడు

## అందరివాడిగా, అజాతశత్రువుగా కీర్తి గడిరచిన మార్క్సిస్టు నేత

- కడసారి చూపుకోసం వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, నాయకులు
- ఆదర్శ రాజకీయాలతో పదవులకు వన్నె తెచ్చిన దివంగత మాజీ సర్పంచ్
- నేడు కురుకుంట్ల సైదారెడ్డి సంస్మరణ సభ
- హాజరుకానున్న అన్ని పార్టీల అగ్రనేతలు

వనం నాగయ్య, కెరటం న్యూస్

**అభ్యుదయం ఆయన ఊపిరి..** పేదల సంక్షేమం ఆయన ఆశయం.. పుట్టింది అగ్రకుల భూస్వామ్య కుటుంబంలోనే అయినా, జీవితాంతం పేద, బడుగు బలహీన వర్గాల కోసం పరితపించారు. ఒకానొక దశలో పేదలకు మద్దతుగా నిలిచి గ్రామంలోని భూస్వాములనే దిక్కరించిన ధీశాలి.. కాకలు తీరిన ఆదర్శ కమ్యూనిస్టు నేతగా ఆ గ్రామంలో అందరికీ ఆయన మాట వేదం.. ఎవరు ఏ కష్టంలో ఉన్నా సరే వెంటనే స్పందించి ఆదుకునే మనస్తత్వం.. ఇన్ని సుగుణాలున్న మంచి మనిషి ఎవరనేగా మీ ప్రశ్న.. ఇంకెవరో కాదు.. చింతకాని మండలంల రామకృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, మార్క్సిస్టు పార్టీ నాయకుడు, అమరజీవి కురుకుంట్ల పెద్ద సైదారెడ్డి. గ్రామ సర్పంచ్‌గా, నాయకునిగా గ్రామంలో చెరగని ముద్ర వేసుకున్న సైదారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నేడు ఆయన సంస్మరణ సభ నిర్వహించేందుకు కుటుంబసభ్యులు ఏర్పాట్లు పూర్తిచేశారు. అజాతశత్రువుగా, అందరివాడిలా, పేదలపక్షపాతిగా చెరగని ముద్ర వేసుకున్న మాజీ సర్పంచ్ కురుకుంట్ల పెద్దసైదారెడ్డి ఆదర్శ జీవితంపై 'కెరటం న్యూస్' ప్రత్యేక కథనం..



### నిఖార్సయిన నాయకుడు పెద్దసైదారెడ్డి..

రామకృష్ణాపురం గ్రామం వాస్తవానికి అత్యంత సున్నితమైన గ్రామం. రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన పల్లె. సుదీర్ఘకాలంపాటు ఈ గ్రామంలో ఓ జాతీయ పార్టీకి కమ్యూనిస్టు ల మధ్య ఉప్పు, నిప్పు లా రాజకీయ వైరుద్యా లుండేవి. ఈ ఆధిపత్య పోరులో చాలా సార్లు పెద్ద ఎతున ఘర్షణలు కూడా చెలరేగాయి. ఊరు ఊరంతా ఎంతో చైతన్యవంతమైంది. ఈ లాంటి గ్రామం లో తొలుత సీపీఐ నాయకునిగా తన రాజకీయ ప్రస్థానం మొదలెట్టిన పెద్దసైదారెడ్డి ఒకసారి గ్రామ సర్పంచ్‌గా కూడా పనిచేసి గ్రామంలో సుపరిపాలన అందించారు. రాజకీయాలంటే కక్షలూ, కార్పణ్యాలు కాదనీ, గ్రామాన్ని ఏకతాటిపైకి తీసుకురావడమే అసల్కైన రాజకీయాలని యావత్ గ్రామాన్ని ఒక్కతాటిపైకి తెచ్చి తనేంటో నిరూపించుకున్న ధీశాలి. అలాంటి పరిస్థితుల్లో గ్రామంలో అభివృద్ధికి బాటలు పడ్డాయి. మనమంతా ఒకటేనని చాటి చెప్పి ఏకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకే రామకృష్ణాపురం ఆదర్శంగా నిలిచిందంటే అతిశయోక్తికాదు. ఇప్పుడు రామకృష్ణాపురం అంటే జిల్లాలో ఒక ప్రత్యేకత ఉందంటే ఇలాంటి నాయకుల కృషి ఎంతో ఉందని చెప్పక తప్పదు. సైదారెడ్డికి భార్య సుభద్రమ్మ, ముగ్గురు









కూతుళ్లు, ఒక కుమారుడు(సులోచన, రవిందర్‌రెడ్డి, ప్రమీల, నిర్మల) ఉన్నారు.

**ఆణిముత్యం లాంటి నాయకున్ని మింగిన అనారోగ్యం...**

రామకృష్ణాపురం గ్రామంలో ఆదర్శ నాయకుల్లో ఒకరిగా ముద్ర పడిన పెద్దసైదారెడ్డి గతేడాది నుండి అ నారోగ్యం వెంటాడింది. తొలుత స్వల్ప బ్రెయిన్ స్ట్రోక్‌కు గురికాగా, ఇటీవల కిడ్నీ, హృద్రోగ సమస్యలు చుట్టు ము ట్టాయి. దీంతో అత్యుత్తమ వైద్యం అందించినప్పటికీ, వ యసు పైబడటంతో కోలుకోలేక పోయారు. ఈక్రమంలో ఇటీవల మృతిచెందారు. ఆణిముత్యం లాంటి నాయకు న్ని అనారోగ్యం కాటేయడంతో యావత్ గ్రామం కన్నీరు పెట్టుకుంది. వేలాది మంది వివిధ ప్రాంతాల నుండి తర లివచ్చి తమ అభిమాన నాయకుని కడసారి చూసుకుని కన్నీటి నివాళులు అర్పించారు. దాదాపు అన్ని రాజకీయ పార్టీల జిల్లా అగ్రనేతలు పెద్దసైదారెడ్డి అంతిమయాత్రలో పాల్గొనటం ఆయనకు సమాజంలో ఉన్న మంచి పేరుకు నిదర్శనం. తాను రాజకీయ నాయకునిగా ఎలాంటి పక్ష పాతం లేకుండా తన పదవిని పవిత్రంగా భావించి సర్పం చ్‌గా తిరుగులేని పరిపాలన సాగించి తన పేరు గ్రామం లో చిరస్థాయిగా నిలిచిపోయేలా చేశారు. అంతిమ యాత్రలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా సీనియర్‌నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి మడుపల్లి గోపాల రావు, గ్రామ శాఖ కార్యదర్శి కావా సీతా రామిరెడ్డి, జిలా నాయకులు వత్సవాయి జా నకిరాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ జిల్లా నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సీపీ ఐ అనుబంధ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొండపర్తి గోవిందరావు, టీఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్షపార్టీల ముఖ్యనేతలు పాల్గొని ఆదర్శ నాయకునికి ఘననివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తన అనుచరుల తో కలిసి పెద్దసైదారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సైదారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

**నేడు సైదారెడ్డి సంస్మరణ సభ..**

రామకృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్ కురుకుంట్ల పెద్ద సైదారెడ్డి సంస్మరణ సభ నేడు నిర్వహించేందుకు ఆయన కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా ఆయన అభిమానులు తరలివచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఆయన తనయుడు రవిందర్ రెడ్డి గ్రామంలో బీఆర్ఎస్ నాయకునిగా ఉంటూ గ్రామస్తులకు అండగా ఉంటున్నారు. తన తండ్రి ఏవిధంగా గ్రామస్తులకోసం పరితపించారో అదే విధంగా రవిందర్‌రెడ్డి సైతం గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా వారికి ఆర్థికంగా సాయం చేస్తూ, ఆరోగ్యం బాగోలేనివారికి, అనాధలకు తన శక్తివంచన లేకుండా సాయ పడుతున్నారు.

**ఆదర్శ నాయకుడు సైదారెడ్డి..: మడుపల్లి గోపాలరావు (సీపీఐ(ఎం) చింతకాని మండల కార్యదర్శి)**

**సైదారెడ్డి గారు నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శం. ఆయన గ్రామంలో ఆదర్శ రాజకీయాలు కొనసాగించి, జీవితాంతం పేదల కోసం పనిచేశారు. ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్న వేలాది మందిని బట్టి ప్రజల్లో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తించవచ్చు. పెద్ద సైదారెడ్డి గారి మరణం సీపీఐ(ఎం) గ్రామ శాఖకు తీరని లోటు. ఆయన ఆశయాల సాధనకోసం కృషిచేస్తాం. సీపీఐ(ఎం) మండల కమిటీ తరపున సైదారెడ్డి గారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాం.**



**గ్రామస్తుల మనసుల్లో ఆయన ఎన్నటికీ నిలిచిపోతారు..: వాకా సీతారామిరెడ్డి (సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి, రామకృష్ణాపురం)**



**పెద్దసైదారెడ్డి గారి మరణాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన సేవలు గ్రామంలో ఎన్నటికీ గుర్తుండిపోతా యి. అనేక మంది నిరుపేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఆయన తనవంతుగా సాయం చేశారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆయన ముందు నిలబడి వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపేవారు. సైదారెడ్డి గారు గ్రామంలో ఆదర్శ రాజకీయాలు నిర్వహించి గ్రామంలో అభివృద్ధిని కాంక్షించారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటు. జోహార్ కా.సైదారెడ్డి గారు.**